

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

మంగళవారం, 9 సెప్టెంబర్ 2025

8 పేజీలు


## సీఎం సహాయ నిధి

# పేదలకు వరం

- రాష్ట్ర పర్యాటక మంత్రి కందుల దుర్గేష్
- పెరవలి మండల కేంద్రంలోని దీపిక ఫంక్షన్ హాల్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి దుర్గేష్
- 50 మంది బాధితులకు రూ.40.01 లక్షలు పంపిణీ



**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్యబ్యూరో :** ఓ వైపు ప్రజల ఆరోగ్యం, మరోవైపు నిడదవోలు నియోజకవర్గం అభివృద్ధి, ఇంకోవైపు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సోమవారం పెరవలి మండల కేంద్రంలోని దీపికఫంక్షన్ హాల్‌లో మంత్రి కందుల దుర్గేష్ స్వయంగా నిడదవోలు నియోజకవర్గంలో అనారోగ్యం బారిన పడిన50మంది బాధితులకు రూ.40.01 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ వోసీ పత్రాలు పంపిణీ పంపిణీ చేశారు. అందులో 47మందికిరూ.29,01,784విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు,ముగ్గురికిరూ.11లక్షల విలువైన ఎల్‌వోసీ పత్రాలను అందించామన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం అని, ఇప్పటివరకు నిడదవోలు నియోజకవర్గంలో సీఎం సహాయనిధి క్రింద344మందికి రూ.2,84,48,563 మేర లబ్ధి చేకూర్చామని వెల్లడించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లకు మంత్రి దుర్గేష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పెరవలి మండల బాధితులు నిడదవోలుకు రావడం ఇబ్బందని గ్రహించి నేడు పెరవలి మండల కేంద్రంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఇకపై సీఎంఆర్ఎఫ్ చెక్కులు క్యాంపు కార్యాలయం ద్వారా కాకుండా ఉండ్రాజవరం, నిడదవోలు, పెరవలి సహాఒక్కో మండలంలో ఒక్కోసారి నిర్వహిస్తామన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న అనంతరం బాధిత లబ్ధిదారులు సీఎం చంద్రబాబునాయుడుకు, మంత్రి కందుల దుర్గేష్‌కుకృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ఆపన్నులకు హస్తం అందించేందుకు కూటమి ప్రభుత్వం సీఎం సహాయనిధి ద్వారా నిరంతరం ఆర్థికసాయం అందిస్తుందని అన్నారు.గతంలో ఈస్థాయిలో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థికసాయం అందిన దాఖలాలు లేవన్నారు. అరకొరగా మాత్రమే సాయం అందేది అన్నారు. ఇకపై ఎవరైనా సమస్యతో వస్తే తాను నేరుగా వారి సమక్షంలోనే అధికారులతో మాట్లాడి సమస్యపరిష్కారానికికృషి చేస్తానన్నారు. రాజకీయ పరమైన విబేధాలున్నప్పటికీ ఏ పార్టీ వారైనా ఆపద ఉందని వస్తే కుల,మత, ప్రాంత, పార్టీ, వర్గాలకతీతంగా సాయం చేస్తామన్నారు. కొన్ని సందర్భాల్లో మానవతాదృక్పథంతో వ్యవహరిస్తామే తప్ప రాజకీయ పరమైన విషయంలో తగ్గేదే లేదన్నారు. దీపం-2 పథకం, ఇంటి వద్దకే బియ్యం, పెన్షన్ల పంపిణీ అంశాల్లో సలహాలు, సూచనల కోసం అధికారులతో సమన్వయం చేసుకునేలా

- తరువాయి 2లో..

# కంద పంటకు సరైన ధరకి..

- మార్కెటింగ్ వ్యవస్థలో సమతుల్యత అవసరం
- కలెక్టర్ పి.ప్రశాంతి సూచన



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** జిల్లాలో కంద పంటకు సరైన మార్కెట్ ధరలభించడం లేదనే రైతుల ఆందోళనల దృష్ట్యా, ఉత్పత్తి-సరఫరా - మార్కెటింగ్ వ్యవస్థలో సమతుల్యతను తీసుకురావడానికి ప్రత్యేక చర్యలు అవసరమని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు.సోమవారం ఉదయం బొమ్మూరులో కలెక్టర్ ఛాంబర్‌లోఉద్యానవన, మార్కెటింగ్ అధికారులు, శాస్త్రవేత్తలు, మైక్రో ఇరిగేషన్ నిపుణులు, రైతులు, వ్యాపార వర్గాల ప్రతినిధులతో కలెక్టర్ పి. ప్రశాంతి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిల్వ

- తరువాయి 2లో..

## దళితుల వర్గీకరణను

# చంద్రబాబు వెనక్కి తీసుకోవాలి

- సీఎంగా దామోదరంను చేస్తే రాష్ట్ర విభజన ఆగేది
- కాంగ్రెస్ ద్వారానే భారత రాజ్యాంగం పరిరక్షణ
- ఆయిల్ కొనుగోలులో మోడీ ప్రభుత్వం భారీ కుంభకోణం
- సిడబ్ల్యుసి సభ్యుడు, కేంద్ర మాజీమంత్రి చింతా మోహన్ వెల్లడి



**ఉమ్మడిగోదావరి జిల్లాల సూర్యబ్యూరో :** దళితుల మధ్య వివాదాలను రెచ్చగొట్టి వారి వర్గీకరణ విభజనకు సహకరించిన సీఎం చంద్రబాబు తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అలాగే ఆంధ్ర రాష్ట్ర విభజన జరగకుండా ఉండేందుకు దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి మరణం తర్వాత అప్పటి సీఎం కిరణ్ కుమార్ రెడ్డికి బదులుగా తెలంగాణకు చెందిన దామోదరం రాజనరసింహకు సీఎం పదవి తమ కాంగ్రెస్ పార్టీ కట్టబెడితే రాష్ట్ర విభజన జరిగేది కాదని సిడబ్ల్యుసిసభ్యుడు,కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్‌పేర్కొన్నారు. సోమవారం కాకినాడలో చింతామోహన్ హెూటల్లో విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చింతామోహన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ద్వారానే భారత రాజ్యాంగ పరిరక్షణ జరుగుతుందని అందులో భాగంగా కుప్పం నుంచి చేపట్టిన యాత్ర సోమవారం సాయంత్రం కాకినాడకు చేరుతుందని చెప్పారు.ఈసందర్భంగా చింతా మోహన్ మాట్లాడుతూ 40 ఏళ్ల క్రితం కాంగ్రెస్ పార్టీకి దళితులంతా అండగాఉన్నారని తెలుసుకున్న టీడీపీ

- తరువాయి 2లో..

## ప్రజారోగ్య పరిరక్షణకు

# కూటమి ప్రభుత్వం కృషి

- త్వరలో రామచంద్రపురంలో డయాలసిస్, ఫిజియోథెరపీ యూనిట్లు ఏర్పాటు
- అడ్వాన్స్‌డ్ లైఫ్ సపోర్ట్ 108 అంబులెన్స్ ప్రారంభించిన మంత్రి సుభాష్







**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసి మెరుగైన ఆరోగ్య వసతుల కల్పన కొసం విశేషంగా కృషి చేస్తోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో సుమారు రూ.40 లక్షల వ్యయంతో కేటాయించిన అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ 108 అంబు లెన్స్ ను సోమవారంమంత్రి సుభాష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల వరకు వైద్య సేవలు ఉచితంగా అందజేస్తుందన్నారు. ఈ వాహనంలో అడ్వాన్సడ్ లైఫ్ సపోర్ట్‌తో ఒకేసారి ముగ్గురు రోగులను తరలించేందుకు

- తరువాయి 2లో..

# దళితుల వర్గీకరణను చంద్రబాబు వెనక్కి తీసుకోవాలి

మొదటిపేజి తరువాయి

వారిని విభజించేందుకు కుట్రను ఆనాడే పన్నారన్నారు. రాష్ట్ర విభజన విషయంలో కూడా కేసీఆర్ వెనుక మాదిగలు రాజ్యాధికారం దిశగా ఉండడంతో విభజన జరిగిందన్నారు. దళితుల మనోభావాలను ఆయా ప్రభుత్వాలు అర్థం చేసుకోవాలని లేని పక్షంలో భారతదేశం రెండుగా విడిపోతుందని మోహన్ చెప్పారు. దళితుల్లో సుమారు 800 వరకు ఉప కులాలు కులాలు ఉన్నాయని ఒక్క ఉత్తరప్రదేశ్‌లో 87ఉన్నాయన్నారు. అందువల్ల వర్గీకరణ విషయాన్ని సీఎం చంద్రబాబు వెనక్కి తీసుకోవాలని దళితులు కష్టాల్లో, కన్నీళ్లతో జీవిస్తున్నారని వివరించారు. ప్రధాని మోడీ 11 ఏళ్లుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని ఆయన 2029 వరకు ఆ హోదాలో ఉండరనే నమ్మకం తనకు ఉందన్నారు. రష్యా నుంచి లీటర్ 30 రూపాయలు కొన్న పెట్రోలును బంకుల్లో 115 రూపాయలకు అమ్ముతున్నారని ఈ 85 రూపాయల వ్యత్యాసం ఎక్కడికిపోతుందో బయటకు చెప్పడం లేదన్నారు. ఈ వచ్చిన నగదు వ్యత్యాసంను మోడీ సన్నిహితులైన ఇద్దరు మిత్రులకు పంచుతున్నారని చెప్పారు. అలాగే 14 లక్షల కోట్ల రూపాయలను బడా పారిశ్రామికవేత్తలకు రుణమాఫీ చేశారని చెప్పారు. ఈ విధంగా ఆయిల్ కుంభకోణం, 14 లక్షల కోట్ల రుణమాఫీ విషయంపై బీజేపీ శ్రేణుల్లో అంతర్మధనం జరుగుతుందని దీనిపై వారు ఎటువంటి సమాధానం చెప్పకుండా మిన్నకుండిపోతున్నారన్నారు. రాష్ట్రంలో వాట్సాప్ పాలన కాకుండా వాటాల పాలన సాగుతుందన్నారు. అమరావతిలో 70వేల ఎకరాలు రైతుల నుంచి బలవంతంగా సేకరించి పారిశ్రామికవేత్తలకు కారుచౌకగా భూములు కట్టబెట్టి రియల్ ఎస్టేట్ వ్యాపారం సీఎం చంద్రబాబు చేస్తున్నారన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం కేవలం మోడీ, అమిత్ షా భజనలు చేయడానికి పనిచేస్తుందన్నారు. బీహార్ రాష్ట్రంలో ఒక్క సింగల్ రూమ్ ఉన్న ఇంటిలో 70 దొంగ ఓట్లు చేర్పించారన్నారు. సీఎం చంద్రబాబు ఆరోగ్య రంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని తక్షణమే మెడికల్ కళాశాల సీట్లను ప్రైవేటు పరం చేసే విషయాన్ని మానుకోవాలని మోహన్ హితవు పలికారు. చంద్రబాబు, మోడీ విధానాల వల్ల ఎంతోమంది పేదలుగా మారుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజల సానుభూతి పెరుగుతుందని బయటికి వెళ్లిన నాయకులంతా తిరిగి వస్తారని 2029లో అధికారంలోకి వస్తుందని చింతా మోహన్ చెప్పారు.

# ప్రజారోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కృషి

మొదటిపేజి తరువాయి

వీలు ఉందన్నారు. ఈ వాహనంలో 28 రకాల అత్యవసర ఔషధాలుతో పాటు, అనుభవజ్ఞులైన టెక్నీషియన్ కూడా అందుబాటులో ఉంటారన్నారు. రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చి దిద్దే క్రమంలో ఆరోగ్య పరిరక్షణకై అత్యంత ప్రాధాన్యతను కల్పిస్తోందన్నారు. త్వరలో ఏరియా ఆసుపత్రిలో కిడ్నీ రోగుల నిమిత్తం డయాలసిస్ యూనిట్, ఫిజియోథెరపీ యూనిట్ లను కేటాయించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో ఒత్తిడి వల్ల మానసిక ప్రశాంతత కోల్పోయి ప్రతి ఒకరు అనారోగ్యానికి గురవు తున్నారన్నారు. అధునాతన వైద్య సేవలు అందరికీ అందుబాటులో ఉండేలా ముందుచూపు సంకల్పంతో ప్రభుత్వం ప్రజారోగ్య పరిరక్షణకై పెద్ద పీట వేసిందన్నారు. అనంతరం ఆసుపత్రిలో పలు వార్డులను సందర్శించి రోగుల ఆరోగ్య స్థితిగతులను, అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించి రోగులు త్వరగా కోలుకునే విధంగా సత్వర వైద్య సేవలను అందించాలని ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కు సూచించారు. ప్రపంచ ఫిజియోథెరపీ డే సందర్భంగా మంత్రి సుభాష్ ఫిజియోథెరపిస్టులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, డిజాస్టర్ మేనేజ్మెంట్ అధికారి అవినాష్, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ అక్కల రష్వంత్ రాయ్, ఎస్కేపిపి ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ సలాది నాయుడు మాస్టర్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వుండవిల్లి శివ, కడియాల రాఘవన్, జాస్తి విజయలక్ష్మి, బళ్ల లక్ష్మీ, శంకర్ నారాయణ, రాజు, 108 జిల్లా మేనేజర్ వెంకటేష్, కూటమి పార్టీ నాయకులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం




**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.రత్నమాణిక్యం తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అందరికీ విద్య అనే భావనను పెంపొందించడంతోపాటు ఇది అందరి ప్రాథమిక హక్కు అని చాటి చెప్పడం ఈరోజు ముఖ్యోద్దేశ్యం అన్నారు. వ్యక్తులు సమాజాభివృద్ధిలో అక్షరాస్యత పాత్ర ప్రముఖమైనదన్నారు. స్థిరమైన అభివృద్ధికి అధిక అక్షరాస్యత అవసరమన్నారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 8న అక్షరాస్యత దినోత్సవం జరుపుకోవడం ద్వారా అక్షరాస్యత ప్రాముఖ్యతను, దాని ప్రగతిని ఎదురయ్యే సవాళ్లను గుర్తు చేసేటట్లువుతుందన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ముల్లి శేఖర్ మాట్లాడుతూ అక్షరాస్యత అనేది వ్యక్తులు తమ హక్కులను పొందేందుకు, సమాజంలో అర్థవంతంగా పాల్గొనడానికి, సామాజిక, ఆర్థిక సవాళ్లను అధిగమించడానికి మరియు శాంతియుత ప్రపంచానికి దోహదపడటానికి వీలు కల్పిస్తుందన్నారు. ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ జి. సాయికుమార్ అక్షరాస్యతను ఉద్దేశించి 2025 సంవత్సరపు థీమ్ "డిజిటల్ యుగంలో అక్షరాస్యతను మరింతగా ప్రోత్సహించడం" అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు జి.వెంకట్రావు, ఎస్.అప్పనమ్మ, కె.శకుంతల, కె.శైలజ, ఎమ్.నాగ మోహన్ రావు, ఆర్. మౌనిక, బి. శ్రీనివాసరావు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా చైతన్యానికి కళలు పునాది కావాలి

**– సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి వ్యవస్థాపకులు డాక్టర్: గరికిపాటి రాజారావు గారి 62వ వర్ధంతి కార్యక్రమం రాజమండ్రి తుమ్మలావ రామచంద్రరావు పేటలో ఉన్న రాజారావు విగ్రహం వద్ద జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా రాజారావు విగ్రహానికి సీనియర్ కళాకారులు బొడ్డు బుల్లబ్బాయి, తాటిపాక మధు, కుంద్రపు రాంబాబు, ప్రజానాట్య మండలి రాష్ట్ర ఉపాధక్షులు మహంతి లక్ష్మణరావు పూలమాలలోతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు బొడ్డు బుల్లబ్బాయి మాట్లాడుతూ డాక్టర్: గరికపాటి రాజారావు ఆధ్వర్యంలో మాభూమి నాటకం వందల దళాలతో రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శించిందని ప్రజలను ఎంతగానో చైతన్యపరిచిందని ఆ క్రమంలో ప్రభుత్వం ప్రజానాట్యమండలి నిషేధించిందని ప్రజా కళలు ప్రజల్ని ఎంతగా చైతన్య పరుస్తాయో ఈ సంఘటన ద్వారా అర్థమవుతుందని ప్రజా చైతన్యానికి కలలు పునాది కావాలి అని అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాకం మధు మాట్లాడుతూ తెలంగాణ రైతంగ పోరాటంలో స్వతంత్ర ఉద్యమంలో ప్రజా కళాకారుల పాత్రని మరువలేమని ప్రస్తుత సామ్రాజ్యవాద విషయ సంస్కృతిని వ్యతిరేకంగా కళారూపాలు తయారవ్వాలని అన్నారు. మహంతి లక్ష్మణరావు మాట్లాడుతూ రాజారావు గారు మట్టిలో మాణిక్యాలని వెలికి తీసిన వాలల్లో అల్లు రామలి ంగయ్య,జమున, కాకరాల,వల్లం నరసింహారావు, అనేక మందిని సినీ రంగానికి పరిచయం చేశారని గుర్తు చేశారు ప్రజానాట్యం మండలి రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలలో భాగస్వామ్యం అవుతుందని అన్నారు.

# సీఎం సహాయ నిధి పేదలకు వరం

మొదటిపేజి తరువాయి

కార్యాచరణ రూపొందించామని అన్నారు. పెన్షన్లలో కోత ఉంటే సరిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పొరపాటున అర్హులు ఎవరికైనా పెన్షన్లు రద్దయితే తిరిగి దరఖాస్తు చేసుకుంటే అందిస్తామన్నారు. రేషన్ కార్డుల సమస్యలు సరిచేస్తున్నామన్నారు. ఏప్రభుత్వ లబ్ధిఅయినా ఒక్కోసారి లేట్ అయినా ఇవ్వడం మాత్రం పక్కాఅని భరోసానిచ్చారు.

నిడదవోలు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నామని ఈ క్రమంలో నిరంతర కృషి చేస్తున్నామని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నియోజకవర్గ ప్రజలకు తాను నిత్యం అందుబాటులో ఉంటానని తెలిపారు. గత ప్రభుత్వం రోడ్లను పట్టించుకోలేదని, కనీసం తట్టెడు మట్టి వేయలేదన్నారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రెయిన్లు నిర్మిస్తామన్నారు.

నిధులు అందుబాటులో ఉన్నాయని, టెండర్లు ఖరారు అయిన వెంటనే రోడ్ల నిర్మాణం ప్రారంభిస్తామన్నారు. పెరవలి నుండి నిడదవోలు వచ్చే ఆర్ అండ్ బి రహదారిపై గుంతల రహిత ఏపీ కార్యక్రమంలో భాగంగా మరమ్మతులు చేపట్టామన్నారు. కానూరు నుండి ఉసులుమర్రు రోడ్డును సీసీ రోడ్డుగా చేయడానికి రూ. 3 కోట్లు నిధులు మంజూరు చేయించానన్నారు. వర్షాలు తగ్గిన వెంటనే పెరవలి నుండి నిడదవోలు వెళ్లేందుకు ఏ రకమైన ఇబ్బందులు లేకుండా నిర్మాణం పూర్తి చేస్తామని మంత్రి దుర్గేష్ ఉద్ఘాటించారు. పీఎం నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు సమగ్రాభివృద్ధి చెందుతున్నాయని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

# కంద పంటకు సరైన ధరకి..

మొదటిపేజి తరువాయి

ఉండని కూరగాయలు విషయంలో మార్కెట్‌లోడిమాండ్ ఉన్న ప్రత్యామ్నాయ పంటలను రైతులు పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ఒకే పంటను వరుసగా పండించడం వలన ధరలు పడిపోవడం, మార్కెట్ ఒడిదుడుకులు రావడం వంటి సమస్యలు వస్తాయని, అందువల్ల పంటల విభిన్నత పై దృష్టి పెట్టాల్సిన అవసరమని పేర్కొన్నారు. రైతుల ఉత్పత్తులను ఖీుతీఎవతీం ూతీశీసబఎవతీ ూతీస్త్రుఅఱయ్‌ఱశీఅం పరిధిలోకి తీసుకురావడం ద్వారా గ్రేడింగ్, ప్యాకేజింగ్, డిమాండ్ ఉన్న మార్కెట్లకు సరుకుల పంపిణీ సులభతరం అవుతుందని చెప్పారు.

ముఖ్యంగా ఎఫ్‌పీవోల కిందకి తీసుకురావడం కోసం Detailed Project Report (DPR) సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ పి.ప్రశాంతి స్పష్టంగా ఆదేశించారు. ఎఫ్‌పీవోల ద్వారా లాజిస్టిక్స్, మార్కెట్ కనెక్టివిటీ బలోపేతం చేస్తే రైతులకు నిజమైన లాభం వస్తుందని అన్నారు.

నిల్వ ఉండని కూరగాయల మార్కెటింగ్‌లో గ్రేడింగ్ సిస్టమ్ (దీవర్ – వీఱసఎశ్రీవ – ఝఖర్ ఋతీఱవ్‌ఎ) ప్రవేశపెట్టి, వాటికి తగిన ధర రాబట్టే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానికంగా కూరగాయల ఉత్పత్తికి సరైన ధర, రైతులకు లాభదాయక మార్కెటింగ్, ప్రత్యామ్నాయ పంటలు, గ్రేడింగ్ సిస్టమ్, ఎఫ్‌పీవో బలోపేతం వంటి అంశాలపై చర్చ జరిగింది. కలెక్టర్ సమగ్ర నివేదికతో పాటు వివరమైన ఋూ= తయారు చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. కంద సాగు విధానం, ఇతర పంటల సాగు కోసం కంద రెడ్డి ఆలోచనా ధోరణి ఎంతో స్ఫూర్తి కలిగించిందని, రైతులకు లాభసాటిగా వ్యవసాయ పద్ధతులు అవలంభించాలని కలెక్టర్ సూచించారు. హార్టికల్చర్ రైతు కంద రెడ్డి (సత్తి భాస్కర్ రెడ్డి), హోల్‌సేల్ వర్తకుడు ఏ. గణపతి మాట్లాడుతూ – ప్రస్తుతం ఒక పుట్టి (250 కేజీ) మార్కెట్‌లో రూ. 5,000– రూ. 6,000 మధ్య ధర లభిస్తోందనీ, రూ. 8,000 దాటితేనే లాభదాయకమని అభిప్రాయపడ్డారు.

అలాగే, ఒకసారి ధరలు పెరిగాయని అదే పంటను తిరిగి పెద్ద ఎత్తున సాగు చేస్తే డిమాండ్ తగ్గి రైతులు నష్టపోయే అవకాశం ఉందని చెప్పారు. అదే సమయంలో దేశ వ్యాప్తంగా పంటల సాగు కోసం ఒక నిర్దుష్ట మైన రూట్ మ్యాప్ అమలు చేయడం, వాటిని రైతులకి చేరవేయడం , ఆయా పంటలు సాగు చేసే విధానంలో సృజనాత్మకత పరిశీలత్మక ప్రతిపాదనలు రూపొందచడం ద్వారా ఉపయోగ పడతాయాని సూచించారు.

# సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోండి!

– గ్రీవెన్స్‌లో ఐటిడిఏ ఏపీవో డి.ఎన్.వి. రమణ



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** గ్రీవెన్స్ లో సమస్యలపై వచ్చిన వినతి పత్రాలు పరిశీలించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వివిధ శాఖల అధికారులకు ఐటీడీఏ ఏపీ జనరల్ డి ఎన్ వి రమణ సూచించారు. రంపచోడవరం ఐటిడిఏ సమావేశం హాలులో వివిధ శాఖల అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని సోమవారం రంపచోడవరం ఐటీడీఏ ఏపీఓ జనరల్ డి.ఎన్.వి.రమణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఓ జనరల్ డి.ఎన్.వి.రమణ మాట్లాడుతూ ఈ వారం వివిధ సమస్యలపై సుమారు 71 దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు. రాజవొమ్మంగి మండలం మారేడుబాక పంచాయితీని రెండు పంచాయతీలుగా విభజించి ఉర్లకులపాడు, కోసూరి వారి వీధి, జి. శరభవరం మూడు గ్రామాలకు ఉర్లాకులపాడు పంచాయతీ ఏర్పాటు చేయాలని మాజీ జెడ్పిటిసి కోసూరి బుజి చిన్నాలమ్మ, జి.తాతారావు, మాజీ సర్పంచ్ కె. గంగమ్మ తదితరులు దరఖాస్తు సమర్పించారు. రంపచోడవరం మండలం లంకపాకల గ్రామంలో డి పట్టా లో ఇల్లు నిర్మించుకుంటున్న సమయంలో అటవీశాఖ వారు ఇల్లు కట్టవద్దని అడ్డుకుంటున్నారని, తమ పట్టాలో ఇల్లు కట్టుకునే విధంగా సమస్య పరిష్కరించాలని కత్తుల బాబురావురెడ్డి దరఖాస్తు సమర్పించారు. వై రామవరం మండలం చింతలపూడి పంచాయతీలో వలస గిరిజనులకు 7 రెవెన్యూ గ్రామాలను గుర్తేడు మండలంలో కలపాలని చింతలపూడి పంచాయతీ సర్పంచ్ పల్లాల సన్యాసమ్మ, వైస్ ఎంపీపీ జోగి రెడ్డి, పల్లాల మంగిరెడ్డి దరఖాస్తు సమర్పించారు. రంపచోడవరం మండలం లంకపాకల గ్రామంలోని గిరిజన రైతులకు సంబంధించి, డి పట్టా భూములలో ఫారెస్ట్ శాఖ వారు వ్యవసాయం చేయనివ్వట్లేదని, గిరిజనులకు సంబంధించిన డి పట్టా భూములలో వ్యవసాయం చేయుటకు అటవీ శాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని అదేవిధంగా అడవి హక్కుల చట్టం ద్వారా పట్టాలు పొందిన రైతులకు పట్టాలలో రెండు మూడు నాలుగు ఐదు ఎకరాల భూమికి పట్టాలు మంజూరు చేయడం జరిగిందని ఈ పట్టాలలో సెంట్ల భూమి ఫారెస్ట్ శాఖ వారు చూపిస్తున్నారని మళ్లీ రీ సర్వే చేసి పట్టాలిచ్చిన భూములకు మా సమస్య పరిష్కరించాలని కత్తుల రామకృష్ణారెడ్డి, పల్లాల గంగిరెడ్డి, కథల చెంబురెడ్డి దరఖాస్తు సమర్పించారు.

ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి.అంబేద్కర్,గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ షరీఫ్ ,డి ఎల్ డి ఓ కె.కోటేశ్వరరావు,పి హెచ్ ఓ దేవదానం,ఎడీపి కె. సావిత్రి , ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు గాబ్రియల్, సుబ్బయ్య, తాసిల్దార్ బాలాజీ, డిప్యూటీ ఎంపీడీవో వై.రాజబాబు, సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారిని ఎం.సావిత్రి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, పి.వెంకటరమణ, రామచంద్ర మూర్తి, మల్లికార్జున రావు, భవాని, ఏఎంఓ విజయభాస్కర్ , డిప్యూటీ తాసిల్దారులు త్రిమూర్తులు, శ్రీధర్, స్వామి, సూపరింటెంట్ బి.కిషోర్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే ఎం.లక్ష్మణ్, సిడిపిఓ కె. ఉమా, డి ఎల్ పి ఓ నరసింహారావు, పీఏఓఎల్ రాంబాబు, డాక్టర్ స్పందన తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ చర్యలు

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఆదేశించారు.సోమవారం ఉదయం 9.30 నుండి 10.30 గంటల వరకు నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో ఆరుగురు పౌరులు ఫోన్ ద్వారా తమ సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో కమిషనర్ భావన ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, శానిటేషన్ , పెన్షన్ ,వంటి విభాగాలకు సంబంధించిన 21 పైగా సమస్యలు కూడిన అర్జీలను ప్రజలు కమిషనర్ భావనకు అందజేశారు.. వాటిపై సంబంధిత శాఖాధికారులను వెంటనే స్పందించాలని కమిషనర్ సూచించారు. పరిష్కరించిన అర్జీల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచాలని కూడా ఆదేశించారు. "ప్రజా ఫిర్యాదులు



పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలి" అని ఆమె అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ పి.వెంకట్రావు, ఎంహెచ్ఓ డా.పృథ్వీచరణ్, మేనేజర్ సీతారాం, టిపిఆర్ఓ శైలజ, అకౌంటెంట్ రామశాస్త్రి, ఉద్యానవన శాఖ ఏడి సిరిల్, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మిడివరం ఆర్టీసీ బస్టాండ్ ఆక్రమణ పై హైకోర్టులో పిటిషన్ వేస్తాం





– జిల్లా వినియోగదారుల రక్షణ సమితి సభ్యుడు అరిగెల బలరామమూర్తి

**అమలాపురం, మేజర్ న్యూస్ :** ముమ్మిడివరం ఆర్టీసీ బస్ స్టేషన్ ప్రయాణికులకు ఉపయోగపడకుండా నిరుపయోగంగా మారిందని, దీనికి ప్రధాన కారణం ఖాళీగా ఉన్న సైట్ లీజు పేరుతో మొత్తం ఆర్టీసీ ప్రాంగణాన్ని ఆక్రమించి ప్రయాణికులకు షెల్టర్ లేకుండా రోడ్డుపైన పడేశారని అంబేద్కర్ కోనసీమ జిల్లా వినియోగదారుల రక్షణ సమితి సభ్యులు అరిగెల బలరామమూర్తి ఆరోపించారు. తక్షణం ఆర్టీసీ బస్సు షెల్టర్ పునరుద్ధరకపోతే హైకోర్టులో పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ క్రింద కేసు వేస్తామని హెచ్చరించారు. జిల్లా వినియోగదారుల రక్షణ సమితి సమీక్ష సమావేశం అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ నిషాంతి, డిసిపిపి సభ్యులు అరిగెల బలరామ మూర్తి, సివిల్ సప్లై జిల్లా అధికారి అడపా ఉదయభాస్కర్ అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ఆర్ టి సి, మెడికల్ హెల్త్, లీగల్ మెట్రాలజీ, మున్సిపల్ కమిషనర్ పాల్గొన్న ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్న సభ్యులు అరిగెల బలరామమూర్తి మాట్లాడుతూ మెడికల్ అండ్ హెల్త్ శాఖ అధికారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు విధిగా తనిఖీ చేయాలని, కొత్తపేటలో ఒక పేషెంట్ వైద్యానికి వస్తే ఆమెకు లెప్రసీ లేకుండానే లేప్రసి మందులు ఇవ్వడం వల్ల ఆమెకు వాంతులు విరోచనాలు జరిగి ప్లేట్లెట్లు పడిపోయి కోమా స్టేజికి వచ్చిందని సంబంధిత విషయం పరిశీలించి తగు చర్య తీసుకోవాలని కోరారు. కమర్షియల్ టాక్స్ శాఖ సమీక్షలో ఒక వ్యక్తి బట్టలు వ్యాన్ మీద అమ్ముతూ బిల్ ఇవ్వకుండా నాసిరకం బట్టలు అమ్ముతున్నారని దానివల్ల వినియోగదారులు నష్టపోతున్నారని తగు విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లీగల్ మెట్రాలజీ శాఖ పైన సమీక్ష చేస్తూ ప్యాకేజ్ కమోడిటీని పరీక్షించాలని, పెట్రోల్ బంకుల్లో తూకాలు కొలతలు తనిఖీ చేయాలని కోరారు. సమావేశానికి ముందుగా జాయింట్ కలెక్టర్ నిశాంతి మాటా ్లడుతూ జిల్లా అధికారులందరూ తమ శాఖలపై వినియోగదా రులకు జరుగుతున్న నష్టాలను, సేవా లోపాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకో వాలని కోరారు. ఈ సమావేశంలో అమలాపురం మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్, బి.వి.వి.సత్యనారాయణ, ఆదిత్య కిరణ్, గాయత్రి, అభి రామ్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన చిర్ల జగ్గిరెడ్డి



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** ఇటీవల జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదిన పురస్కరించుకుని కొంతమంది ఆకతాయిలు చేసిన అల్లర్లలో రావులపాలెం మండలం ఈతకోట గ్రామానికి చెందిన మానే వెంకట ఐశ్వర్య అనే 8 సంవత్సరాల పాపకు భుజానికి ఫ్రాక్చర్ అయింది. కొత్తపేట గవర్నమెంట్ ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఈతకోటలోని ఐశ్వర్య తన ఇంటికి వచ్చేసారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆ పాప ఇంటికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పి 10,000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. అనంతరం అదే దాడిలో గాయపడిన మట్ట సుబ్బలక్ష్మి, మట్ట సూర్యనారాయణను జగ్గిరెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, సంఘసభ్యులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన చిర్ల జగ్గిరెడ్డి





**రావులపాలెం, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం ఈతకోట గ్రామంలో కొడమంచిలి శేఖర్ గారి అత్తయ్య కొల్లి సత్యవతి ఇల్లు నిన్న అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోయింది. ఈ ఘటన తెలిసిన తర్వాత ఈ రోజు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి బాధితులను పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి మానవతా దృక్పథంతో సహాయం చేస్తూ 25 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు మరియు రూ.5000 నగదు అందజేశారు. చిర్ల జగ్గిరెడ్డి బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పుతూ, పార్టీ తరఫున ఎల్లవేళల అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## దళితులపై దాడులు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదు

– వైస్ ఎంపిపి దొంతు మంగేశ్వరరావు



**ఎటపాక, మేజర్ న్యూస్ :** దళితులపై దాడులు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని ఎటపాక వైస్ ఎంపిపి దొంతు మంగేశ్వరరావు హెచ్చరి ంచారు. సోమవారం అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గౌరీదేవీపేట గ్రామస్తులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎటపాక వైస్ యం పి పి దొంతు మంగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. ఎటపాక మండలం గౌరీదేవిపేట కాలనీలో ఈనెల ఆరవ తేదీన జంగాల సాయిబాబు అనే వైసీపీ కార్యకర్త గేదెల కాపరి దళిత యువకుడు గవ్వల వెంకటేశును అకారణంగా కులం పేరుతో దూషిస్తూ తీవ్రంగా గాయపరిచినాడు అని, జంగాల సాయిబాబు గతంలో కూడా ఇరువురు దళితులను విచక్షణారహితంగా దాడి చేసిన సంఘటనలు ఉన్నాయని, ఇతని ప్రవర్తన రోజురోజుకీ మీతి మిరిపోయిందని, ఇతని ఆగడాలకు అంతులేదు అని, ఇతనే కాకుండా కాలనీలో మరి కొంతమంది రౌడీయిజంగా చేస్తూ తిరుగుతూ అలజడులు సృష్టిస్తున్నారని ఆయన అన్నారు. సదరు జంగాల సాయిబాబుపై ఫిర్యాదు చేయటం పోలీసులు సదరు విషయమై కేసు నమోదు చేయడం జరిగిందని, కానీ జంగాల సాయిబాబా అనే వ్యక్తి ఇతని వెనుక ఉన్న ఘర్షణ సృష్టించే వ్యక్తులు పట్ల పోలీసులు దృష్టి కేంద్రీకరించాలని సరియైన చర్యలు తీసుకోవాలని, గ్రామస్తులంతా దళిత పేద సాద అగ్రవర్ణాల బేధాలు లేకుండా గవ్వల వెంకటేష్‌పై దాడిని తీవ్రంగా ఖండించడం జరిగింది అని, భవిష్యత్తులో ఎటువంటి జరగకుండా కట్టడి చేయాలని గ్రామస్తులంతా కోరుతున్నారని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు అమరవరపు రాము, సర్పంచ్ ఉలవల శివ, కనకరాజు, ఉప సర్పంచ్ నరసింహారావు, గవ్వల కొండలరావు, గవ్వల వెంకటేష్, గవ్వల జోగారావు, ధారా రమేష్, ధారా రవి, రామారావు, తాళ్లూరు శ్యామలరావు, కోలా సత్యనారాయణ, రఫీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపాల్ కొండ్రు రమేష్ బాబుకు ఘన సన్మానం



**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం సాయంత్రం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ గ్రహీత, ప్రిన్సిపాల్ కొండ్రు రమేష్ బాబు ను కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా రసాయన శాస్త్ర అధ్యాపకులు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు తీర్చి దిద్దడానికి ప్రిన్సిపాల్ సేవలను కొనియాడుతూ భవిష్యత్తు లో జాతీయ స్థాయిలో కూడా వారికి గుర్తింపు లభించాలని అభిలషించారు. వృత్తిని నిబద్ధతతో నిర్వహించి నిజాయితీగా ఉండే వ్యక్తి కొండ్రు రమేష్ బాబు అని కొనియాడుతూ వారిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు పైకి ఎదగాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులను గురువును గౌరవించినవారు తప్పనిసరిగా ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని సన్మాన గ్రహీత ప్రిన్సిపాల్ కొండ్రు రమేష్ బాబు అన్నారు. విద్యార్థులు ఎల్లప్పుడూ తమ తల్లిదండ్రుల కష్టాన్ని గమనించి మంచి స్థితిలో ఉండాలనే వారికోరిక నెరవేర్చి ఉత్తమ పౌరులుగా రూపొందాలని ఆయన ఉద్బోధించారు.నేటి బాలలే రేపటి పౌరులనీ, వారు చదువుపై దృష్టి పెట్టి సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యాభివృద్ధికి వినియోగించాలని రమేష్ బాబు పేర్కొన్నారు. ఇంకా అధ్యాపకులు సుశీల, భూలక్ష్మి, విజయలక్ష్మి, సాయి చంద్రిక, దుర్గాప్రసాద్, అప్పలనాయుడు, రాము, చంద్రశేఖర్, శివయ్య ప్రిన్సిపాల్ సేవలను కొనియాడుతూ ప్రసంగించారు. కళాశాల విద్యార్థులందరూ ప్రిన్సిపాల్ రమేష్ బాబు ను శాలువాతో సత్కరించి, పువ్వులతో గురుపూజోత్సవాన్ని ఆనందం, సంతోషంతో నిర్వహించి బాగా చదువుకొని కళాశాలకు మంచి ఫలితాలను అందించి ఋణం తీర్చుకుంటున్నారు.

# పాలస్తీనా జెండాలతో ర్యాలీపై విశ్వహిందూ పరిషత్ ఆగ్రహం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడలో దేశాన్ని కించపరిచే నినాదాలు, పాలస్తీనా జెండాలతో ర్యాలీపై నిరసన తెలుపుతూ విశ్వహిందూ పరిషత్ కాకినాడ జిల్లా ఖండించింది.

స్థానిక కాకినాడ నగరంలోని ప్రసిద్ధ కూడళ్లలో ఈ నెల 5న ముస్లిం పండుగ సందర్భంగా జరిగిన వూరేగింపులో కొందరు పాలస్తీనా, పాకిస్థాన్ జెండాలు పట్టుకుని భారతదేశాన్ని కించపరిచే విధంగా బహిరంగంగా ఉరేగింపు నిర్వహించడం దేశ సమగ్రతకు విఘాతం కలిగిస్తుందని, శాంతియుతంగా వున్న కాకినాడ నగరంలో అశాంతికి కారణమైందని, ఇది దేశద్రోహం చర్యగా భావిస్తున్నామని విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు రాజమహంతి రవిశంకర్ పట్నాయక్ అన్నారు. ఇది దేశ ద్రోహుల ఆలోచన అని, దోషులను విచారించి కఠినంగా శిక్షించాలని కోశాధ్యక్షులు గుండోజు ఉదయ భానోజీరావు అన్నారు. తగుచర్యలు తీసుకోవలసిందిగా ఎస్పీ, మరియు ఎ.ఎస్.పి. దేవరాజ్ పాటిల్ కలసి పరిస్థితి వివరించి మెమొరాండం సమర్పించామన్నారు. ఏఎస్పీ స్పందించి దోషులను విచారించి పోలీసు వ్యవస్థ చాలా కఠినంగా వ్యవహరిస్తోందన్నారు. ఇప్పటికే విచారణ ప్రారంభమైందని కార్లు సీజ్ చేశామని వ్యక్తులను విచారిస్తున్నాము అని అన్నారు. ఈ అంశంపై వివిధ జిల్లాలకు విశ్వహిందూ పరిషత్‌లకు చెందిన సభ్యులు తమతమ వాట్సప్ లలో ఈ విడియోలు వైరల్ చేస్తూ తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. సి.ఎమ్. మరియు డిప్యూటి సి.ఎమ్. దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు చిత్తూరు జిల్లా పలమనేరు నగర కమిటీ సీనియర్ సభ్యులు మన్యం చెంచురెడ్డి తెలిపారు. ఈ చర్యను ఉపేక్షించడం మంచిది కాదని, దేశ భద్రతకు పెను ప్రమాదని అన్నారు. త్వరలో ఆ ప్రాంత పరిశీలనకు తమ బృందం కాకినాడ నగరానికి రానున్నట్లు ఆయన తెలిపారు. పాలస్తీనా, పాకిస్థాన్ జెండాలు పట్టుకుని బహిరంగంగా ఉరేగింపు నిర్వహించడం వంటి అంశాన్ని తమ కేంద్ర కమిటీ ద్వారా కేంద్రానికి నివేదిస్తామని చెంచురెడ్డి ప్రకటించారు.

# వి.టి. అభివృద్ధికి పూర్వ విద్యార్థుల కృషి



**రాజమండ్రి, మేజర్ న్యూస్ :** శతాబ్దాల చరిత్ర కలిగిన వి.టి. స్కూల్ అభివృద్ధికి పూర్వ విద్యార్థులందరూ నిరంతరం సహాయ సహకారాలు అందిస్తూ ఉంటారని డి.అప్పల రెడ్డి, సాయిరాం, బచ్చలి శ్రీనివాస్, కొయ్యాల సత్యనారాయణ, కొండమూరి సాయిరాం, ఎలమర్తి ప్రసాద్, దల్లి గోపిరెడ్డి, చిన్ని రమణ, స్వీయ పర్యవేక్షణలో విద్యార్థుల బృందం ప్రకటించింది. పదవ తరగతి చదివి 50 సంవత్సరాలు అయిన సందర్భ ంగా గోల్డెన్ జూబ్లీ పూర్వ విద్యార్థుల బృందం ఆత్మీయ సమ్మేళనాన్ని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు లాలాచెరువు హౌసింగ్ బోర్డ్ కాలనీలో మిత్రుల సహకారంతో ఘనంగా నిర్వహించుకున్నారు. ఆఫ్రికా ,హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ ,కాకినాడ, రాజమండ్రి పరిసర ప్రాంతాల్లోనే మిత్రులతో పాటు ఆస్ట్రేలియా, లండన్, అమెరికాతో పాటు దేశ విదేశాలలో ఉన్న 150 మంది వి.టి. హై స్కూల్ (1975-2025) పూర్వ విద్యార్థుల బృందం నగరంతోపాటు పరిసర ప్రాంతాలలో ఉన్న విశేషాలను కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. తొలుత గోదావరి మాతకు పూజ చేసి సార సమర్పించి హారతితో వీరి ఆత్మీయ సమ్మేళనాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం వ్యక్తిగత పరిచయ కార్యక్రమం నిర్వహించుకోవడమే కాక క్రీడా మరియు ఇతర కార్యక్రమాలను నిర్వహించుకొని వారిలో ప్రతిభ గల వారికి ప్రత్యేక బహుమతులతో సత్కరించుకున్నారు.

ప్రతి సంవత్సరం స్థానికంగా ఉన్న తమ పూర్వ విద్యార్థుల బృందం ఆధ్వర్యంలో పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనతో పాటు విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ మరియు ఇతర అవసరాలను తీరుస్తూ ఉన్నారు. అంతేకాకుండా ఏటా పూర్వ విద్యార్థులందరూ ఆర్థిక స్తోమతను బట్టి అందరూ నిధులు సమీకరించుకొని పాఠశాలకు అందజేయడం ఒక అలవాటుగా మార్చుకున్నారు. విదేశాలలో ఉన్నప్పటికీ పాఠశాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టడమే కాక పాఠశాల అధ్యాపకులను కలసి కావలసిన అంశాలపై సమీక్షలు చేయడం వాటిని సమకూర్చడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం వంటి విషయాలను మర్చిపోకుండా అమలు చేయడం ఈ పూర్వ విద్యార్థుల బృందానికి బాధ్యతగా భావిస్తారు. ఈ బృంద సభ్యులు కుటుంబ సభ్యులతో కలిసి గోదావరి గట్టున ఉన్న ఆలయాలు సందర్శించడమే కాక వాటి విశేషాలను తమ పిల్లలకు వివరిస్తూ ఆనాడు తాము ఏ విధంగా పాఠశాల జీవితాన్ని గడిపామో వాటిని జ్ఞాపకం చేసుకుంటూ ఆ మధుర క్షణాలను నెమర వేసుకున్నారు. మాటామంతి కార్యక్రమంలో రానున్న సంవత్సరాలలో పాఠశాల అభివృద్ధికి అవసరమైన అంశాలపై సమీక్షించడం గొప్ప విషయం. ప్రచారం కోసం కాక పూర్వ విద్యార్థులుగా తమ బాధ్యతగా భావిస్తున్నామని బృందం సభ్యులు ముక్తకంఠంతో ప్రకటించడం వారిలోని పాఠశాల పట్ల ఉన్న భక్తి భావాన్ని చాటుకుంటుంది.

ఈ కార్యక్రమంలో దల్లి అప్పల రెడ్డి, శ్రీనివాస్, బచ్చలి శ్రీనివాస్, ఎర్రమిల్లి లక్ష్మీనారాయణ, కోన రామకృష్ణ, తేల్లి శ్రీనివాస్, మండేలా ఏకాంబర రావు, సీమకుర్తి భానుమతి, వెంట సూర్యకుమారి, కేలం హైమావతి, పణంగిపల్లి ఉమాశంకర్, సాయిరాం, పి.వీరభద్రరావు, ఎల్.ఉమామహేశ్వరరావు, చేబోల్ నరసింహారావు, బానోజీ, హుస్సేన్ షా, కోన రామకృష్ణ, మంతెన మోహన్‌తో పాటు అధిక సంఖ్యలో పూర్వ విద్యార్థుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్ అర్జీలను గడువులోగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ షాన్ మోహన్**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో అందిన అర్జీలను పారదర్శకతతో, నిర్ణిత గడువులోపు పరిష్కరించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమం సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, జేసీ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జే వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసు, ఎస్ఎస్ఏ పీవో వేణుగోపాలరావు తదితర అధికారులు హాజరై కాకినాడ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులను, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ఆన్ లైన్ సమస్యలు వంటి అంశాలకు చెందిన మొత్తం-480 అర్జీలు అందాయి. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన అర్జీదారులు తమ అర్జీలను మీకోసం.ఏపీ.జివోవి.ఇన్ వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీదార్లు తమ యొక్క అర్జీల నమోదు, అర్జీల ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1100కి నేరుగా కాల్ చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ



రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు ఏటీఎం తరహాలో స్మార్ట్ రేషన్ కార్డులు ద్వారా సకాలంలో నిత్యావసర సరుకులు, రేషన్ బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని రంపచోడవరం శాసన సభ్యురాలు, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి పేర్కొన్నారు. సోమవారం స్థానిక అంబేద్కర్ సెంటర్ లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే శిరీషదేవి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ ఏటీఎం తరహాలో స్మార్ట్ రేషన్ కార్డులతో లబ్ధిదారులకు సకాలంలో రేషన్ పంపిణీ చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రంపచోడవరం, చింతూరు డివిజన్ల పరిధిలో 11 మండలాల్లో 1,06,574 మంది రేషన్ కార్డు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు సచివాలయాల సిబ్బంది గ్రామాల్లో ఇండ్లకు వెళ్లి స్మార్ట్ రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈ స్మార్ట్ రేషన్ కార్డుల లబ్ధిదారులకు సకాలంలో రేషన్ పంపిణీ చేసే విధంగా 185 స్మార్ట్ ఈపాస్ మిషన్లు సంబంధిత రేషన్ షాప్ డీలర్లకు అందజేయడం జరిగిందని ఆమె తెలిపారు. అదేవిధంగా దీపం పథకం ద్వారా 5 కేజీల గ్యాస్ సిలిండర్ పొందిన నిరుపేద కుటుంబాలకు 14.2 గ్యాస్ సిలిండర్ మార్చుకునే విధంగా వెసులుబాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ మార్పు రెండు వారాలలో ప్రారంభం అవుతుందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ కమిటీ సభ్యురాలు గొర్లె సునీత, ఎంపీపీ బంధం శ్రీదేవి, జడ్పిటిసి సభ్యురాలు పండా వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ కొమ్మిశెట్టి బాలకృష్ణ, సర్పంచ్ మంగా బొజ్జయ్య, ఎంపీటీసి ఉలవల లక్ష్మి, మండల ప్రత్యేక అధికారి, పశు సంవర్ధక డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, తాహసిల్దార్ బాలాజీ, ఏఎస్ఓ విజయ భాస్కర్, ఉమ్మడి ప్రభుత్వ నాయకులు పి.శ్రీనివాసరావు, కె.రాజశేఖర్ రెడ్డి, వెలుగు ఏపిడి దేగలయ్య, ఏపిఎం గొర్లె కిషోర్, ఆర్ఐ సిహెచ్.నిర్మల, ప్రభుత్వ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, జిసిఎస్ ఎం.శ్రీనివాసరావు, స్థానిక నాయకులు పెంటపాటి అనంత మోహన్, వై.నిరంజనీ దేవి, బుద్ధ వెంకన్న, అడబాల బాపిరాజు, బిజెపి నాయకురాలు పాల్గొన్నారు.

# యూరియా కొరతపై భగ్గుమన్న సీపీఐ

- రైతులకు యూరియా సరఫరాలో కూటమి ప్రభుత్వం విఫలం.
- వ్యవసాయ శాఖ మంత్రిను కంటి ఆసుపత్రి చేర్పించాలి
- సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు




**రాజమహేంద్రవరం,మేజర్న్యూస్ :** రైతులకు యూరియాను అందించడంలో ప్రభుత్వం విఫలమైందని, బ్లాక్ మార్కెట్ ఆపాలని డిమాండ్ చేస్తూ సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్దధర్నా నిర్వహించారు. ప్రభుత్వ మొండి వైఖరి నశించాలని, బ్లాక్ మార్కెట్ ఆపాలని, రైతాంగాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, సీపీఐ జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరంఈకార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ కార్యదర్శి తాటిపాక మధు మాట్లాడుతూ రైతాంగానికి సకాలంలో ఎరువులు అందించక పోవడం శోచనీయమన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు.అధికారంలోకి రాకముందు రైతే రాజు,రైతు లేనిదే రాజ్యము లేదని గొప్ప గొప్ప ప్రగల్బాలు పలికారని, అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు తుంగలో తొక్కరన్నారు.ప్రభుత్వ విధానాలతో రైతులు ప్రతి యేటా అప్పుల ఊబిలో కూరుకుపోయి కోలుకోలేని స్థితిలో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అగ్రహం వ్యక్తం చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యలపై దృష్టి సారించి రైతు డిమాండ్లను తక్షణమే పరిష్కారము చేయాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చయ్య నాయుడు యూరియా కొరత లేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు యూరియా కొరత తీవ్రంగా ఉందని తూర్పు గోదావరిలో యూరియా లేక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని మంత్రి గారిని కంటి ఆసుపత్రి లో చేర్పించాలని అన్నారు ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన యూరియా కూటమి నాయకుల గౌడన్ లోకి వెళుతుందని మధు అన్నారు జిల్లాలోని ప్రతి రైతుకు ప్రత్యామ్నాయ పంటలకు నాణ్యమైన విత్తనాలు ఉచితంగా అందించి జిల్లాకు తగినంత యూరియా రైతులకు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ విద్యుత్ మోటార్లకు,స్మార్ట్ మీటర్లు బిగించే పక్రియను తక్షణం రద్దు చేయాలన్నారు. జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన పోలవరంతో పాటు రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల పూర్తికి అవసరమైన నిధులు విడుదల చేయాలన్నారు. ఎన్నికల వాగ్దానంగా ప్రకటించిన ప్రతి రైతుకు రూ. 20వేలు సాగుసాయం తక్షణం విడుదల చేయాలన్నారు.రైతు రుణ విమోచన చట్టం తెచ్చి,రైతుల రుణాలన్నింటిని ఒకే పర్యాయం మాఫీ చేయాలని,పాడి రైతులకు మద్దతు ధర కల్పించాలన్నారు.కౌలు రైతుల రక్షణకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం తెచ్చి,2013 భూ సేకరణ చట్టంలో రైతు వ్యతిరేక అంశాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.భీమా రుసుం ప్రభుత్వాలే భరించి, 50 సంవత్సరాలు నిండిన రైతులకు రూ.10 వేలు పెన్షన్ మంజూరు. చెయ్యాలన్నారు.నకిలీ విత్తనాలు, ఎరువులు,పురుగుమందులు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రైతులతో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నామన్నారు.ఈకార్యక్రమంలో జట్ల లేబర్ యూనియన్ అధ్యక్షులు కుంద్రపు రాంబాబు, నగర కార్యదర్శి వి కొండలరావు సహాయ కార్యదర్శి పిలావణ్య, పార్టీ నగర కార్య వర్గ సభ్యులు ఎస్ నౌరోజీ, టీ నాగేశ్వరావు, పి త్రిమూర్తులు, కొండావతి, రెడ్డి రమణ, అల్లం వెంకటేశ్వరావు, జట్ల సంఘం అధికార బడి నల్ల రామారావు, పి దేముడు బాబు, కళ్ల అప్పల నాయుడు, వెంకట్రావు, బాలకృష్ణ, మునిసిపల్ నాయకులు దుర్గమ్మ, శారద, పోలమ్మ, గిరి శ్రీను, ప్రజానాట్య మండలి నాయకులు ఉమా, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి నాగేశ్వరావు. రెడ్డి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# యూరియాపై పోరుకు పోస్టర్ ఆవిష్కరించిన వైసీపీ నాయకులు



**గండేపల్లి,మేజర్న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు న్యాయం చేయాలంటూ వైయస్సార్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు నేడు రైతు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలంటూ సోమవారం మండల కేంద్రమైన గండేపల్లి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు మద్దిపట్ల రామకృష్ణ ఆధ్వర్యంలో వైయస్సార్ పార్టీ కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించారు. జగ్గంపేట నియోజవర్గ వైయస్సార్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా పెద్దాపురం ఆర్డీవో ఆఫీస్ వద్ద వరకు వెళ్లి ఆర్డిఓకి వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చలగళ్ల దొరబాబు, రామకుర్తి శ్రీరామచంద్రమూర్తి, అవసరాల పార్థసారథి,తాళ్లూరు మధు కుమార్, కామేశ్వరరావు,అడబాల బాబి, కర్రి కృష్ణ, ఏడాకుల పవన్, వైయస్సార్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# యూరియా అందించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైంది

– సిపిఎం జిల్లా నాయకులు శేషుబాబ్జి



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** రైతులకు సమృద్ధిగా తగినంత యూరియా అందించడంలో ఓటమి ప్రభుత్వం విఫలమైందని సిపిఎం జిల్లా నాయకులు డి. శేష బాబ్జి విమర్శించారు. సిపిఎం మండల కన్వీనింగ్ కమిటీ ఆధ్వర్యంలో... యూరియా కొరత స్థానిక సమస్యలు పరిష్కారానికై పాడా కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. మండల కన్వీనర్ కే చిన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు డి శేషాబాబ్జి హాజరై మాట్లాడుతూ... రైతులకు సమృద్ధిగా యూరియా అందించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు యూరియా కొరత లేదని మాటలో చెబుతున్నారు తప్ప యూరియా కోసం రైతులు అవస్థలు పడవాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఉప్పాడ-పిఠాపురం రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఒక సంవత్సరంలో పూర్తి చేస్తామని డిప్యూటీ సీఎం పవన్ హామీ ఇచ్చారని, నిర్మాణానికి నిధులు ఇచ్చాము అని ప్రకటనలు ఇచ్చారని, కానీ నేటికీ కూడా ఆ నిర్మాణం ఎంతవరకు వచ్చినదో ఎవరికీ తెలియని పరిస్థితి నెలకొందన్నారు. మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డుల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా, శానిటేషన్ నిర్వహణ అధ్వాన్నంగా ఉందన్నారు. డ్రైనేజీలు నిర్మించమంటే అధికారులు ప్లానులు వేస్తాం... బడ్జెట్లో పెడతాం అని చెప్పడమే తప్ప పనులు చేపట్టడం లేదని, దాంతో మురికి నీరు ఇళ్ళ ముందే నిలిచిపోతోందన్నారు. ఇప్పటి కైనా అధికారులు స్పందించి యూరియా కొరత లేకుండా చూడాలని, ఒకటో వార్డులో రాపర్తి వెళ్ళ మార్గం బైపాస్ రోడ్డు ఆనుకుని ఉన్న ప్రజలకు వ్యక్తిగత కొళాయి కలెక్షన్లు మంజూరు చేయాలని,1,2,3,వార్డుల్లో రజక వీధిలో డ్రైనేజీ సౌకర్యం నిర్మించాలని, శానిటేషన్ మెరుగుపరచలని, ఇరిగేషన్ కాలువలు పై ఆక్రమణలు తొలగించాలని,
పిఠాపురం- ఉప్పాడ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరగా చేపట్టాలని, స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పాడా ఎపిడి వసంత మాధవికి వినతిపత్రం అందజేశారు. సమస్యలు అధికార దృష్టికి వెళ్తే తీసుకువెళ్తే నిధులు లేక ఇబ్బందులు పడుతున్నామని అధికారులు తెలిపారని నాయకులు అన్నారు. ఈ నిరసన కార్యాక్రమనికి బీఎస్పీ నాయకులు కందవల్లి లోవరాజు, కౌన్సిలర్ బోనాసుల శివ మద్దతు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కోనేటి రాజు, నాగేశ్వరరావు, వీరబాబు, విశ్వనాథం, కె.మణి, వి.సూర్యనారాయణ, పి. సత్యనారాయణ, కృష్ణవేణి, గోపాలకృష్ణ, అరుణ్ కుమారి, వి. నాగు, జి. అప్పారావు, ఉదయ్ భాస్కర్, నరసింహమూర్తి, బి. రాంబాబు, కె. అపర్ణ, దేవుడబ్బాయి, నున్న, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సిడబ్ల్యూప నూతన కార్యవర్గం ఎన్నిక

– అధ్యక్షుడుగా పాస్టర్ అడపా ప్రసాద్



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** కొత్తపేట మండల క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి ఎన్నికను వాడపాలెం సిడబ్ల్యూప గ్రౌండ్ నందు సోమవారం జిల్లా నాయకులు బిషప్ చిరంజీవి రాజు,పాస్టర్ ఏ.సత్య పర్యవేక్షణలో నిర్వహించారు.అధ్యక్షుడిగా అడపా ప్రసాద్,వైస్ ప్రెసిడెంట్ వడ్డీయ్య స్వర్జన్,సెక్రటరీగా పిల్లి ప్రభాకర్,కోశాధికారిగా ఎమ్.వై.దేవదాస్,జాయింట్ సెక్రటరీగా ఎన్.జైపాల్,ఉప కోశాధికారిగా ఎమ్.రాజబాబు తదితరులను మండలంలోని పాస్టర్స్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు.

## అన్నదానం అఖండ పుణ్యఫలం

– ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** ప్రఖ్యాత పుణ్యక్షేత్రం పలివెల శ్రీ ఉమాకొప్పు లింగేశ్వర స్వామి వారిని సోమవారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దర్శించుకున్నారు. ప్రతి సోమవారం ఆలయం వద్ద నిర్వహించే అన్నదాన కార్యక్రమం ప్రారంభించి ఏడాది గడవడంతో వార్షికోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్నదానం అఖండ పుణ్యఫలమని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.అన్నదాన కమిటీని అభినందించారు.ఆలయ సాంప్రదాయాలతో దేవస్థానం అధికారులు ఆయనకు స్వాగతం పలికారు.అనంతరం స్వామి అమ్మవార్లకు ఎమ్మెల్యే బండారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు ఎమ్మెల్యేకు వేదాశీర్వాచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

### అన్నదాత పోరు పోస్టర్లను ఆవిష్కరించిన వైసీపీ..



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** రైతులకు యూరియాను అందించడంలో కూటమి ప్రభుత్వం విఫలం అయ్యిందని ఏలేశ్వరం టౌన్ వైసీపీ అధ్యక్షుడు శిడగం వెంకటేశ్వరరావు, వైసీపీ రాష్ట్ర యువజన విభాగ కార్యక్రమం కార్యదర్శి బదిరెడ్డి గోవింద్ విమర్శించారు. ఈ సందర్భంగా ఏలేశ్వరం నగర పంచాయతీలో ఉన్న టాక్సీ స్టాండ్ వద్ద అన్నదాత పోరు పోస్టర్లను టౌన్ వైసీపీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టౌన్ వైసీపీ అధ్యక్షుడు శిడగం వెంకటేశ్వరరావు, రాష్ట్ర వైసీపీ యువజన విభాగ కార్యదర్శి బదిరెడ్డి మాట్లాడుతూ రైతులు యూరియా కోసం బారులు తీరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఎరువులు కొరత ఏర్పడిందన్నారు. రైతులకు సరిపడా పంపిణీ కావడం లేదని ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎరువులు కొరత లేదని, కూటమి ప్రభుత్వం రాగానే ఎందుకు ఈ పరిస్థితి ఏర్పడిందని ప్రశ్నించారు. జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి సామంతుల సూర్య కుమార్, జిల్లా అధికార ప్రతినిధి సుంకర రాంబాబు మాట్లాడుతూ రైతులు పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వంలో ఎలాంటి స్పందన లేదన్నారు. దీనిపై ప్రభుత్వం కళ్లు తెరిపించడానికి సత్వరమే ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవడానికి ఈ నెల 9వ తేదీ వైసిపి అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి ఇంచార్జి ముద్రగడ గిరిబాబు ఆధ్వర్యంలో పెద్దాపురం ఆర్డివో కార్యాలయం వద్ద నిరసన చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ దలే కిషోర్, కో ఆప్షన్ మెంబెర్ వాగు బలరాం, కోరాడ ప్రసాద్, జువ్విన వీర్రాజు,మాజీ కౌన్సిలర్లు వాడపల్లి శ్రీను, గొడుగు నాగేంద్ర కుమార్, నాయకులు రాచర్ల రమేష్, పేకల జాన్, డేగల చంద్రమౌళి, సిరిపురపు రాజేష్, జెడి ధనబాబు సేసెట్టి శ్రీను, చందక శేషు, పతివాడ జగదీష్, ఆకుల ఆనంద్, లోగీసు శేఖర్,దత్తి రాజా తదితరులు పాల్గొన్నారు.

# ధవళేశ్వరం గొల్లపేటలో కోతుల స్వైర విహారం

**– ఇళ్ల మధ్యే స్థావరం – భయాందోళనలో ప్రజలు**



**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** ధవళేశ్వరంలోని స్థానిక గొల్లపేట ప్రాంత ప్రజలు కోతుల బారినపడి తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. వీధులలో, ఇళ్ల ఆవరణలలో గుంపులు, గుంపులుగా తిరుగుతున్న కోతులు స్థానికులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఇటీవల కాలంలో చిన్న పిల్లలపై మరియు పెద్దవారిపై దాడి చేసిన ఘటనలు చోటుచేసుకోవడంతో ప్రజలు తీవ్ర భయాందోళనలు చెందుతున్నారు. స్థానికులు ఉద్యోగాలకు వెళ్లే మహిళలు, స్కూళ్లకు,కళాశాలలకు వెళ్లే విద్యార్థులు పట్టుకెళ్లే లంచ్ బాక్సులను మనుషులపై పడి లాగేసుకోవడం ద్విచక్ర వాహనాలపై నిత్యవసర వస్తువులను తీసుకెళ్తున్న వారిపై పడి వారు పట్టుకెళ్లేవి లాగేసుకోవడం వంటివి చేస్తుండడంతో వాటిని అక్కడే వదిలేసి వెళ్ళిపోతున్నారు. అంతేకాకుండా ఇదే ప్రాంతంలో పోలవరం స్పెషల్ కలెక్టర్ వారి కార్యాలయం ఉండడంతో రోజు కలెక్టర్ వారి కార్యాలయంలో పనిచేసే మహిళా ఉద్యోగస్తులు బస్సు దిగి కార్యాలయానికి నడుచుకుని వెళ్లడానికి తీవ్రభయాందోళనకు గురవుతున్నారు. వారి చేతిలో లంచ్ బాక్స్ పెట్టుకునే బ్యాగ్ లాంటివి ఉంటే లాగేసుకోవడం కార్యాలయాలలో పనిచేసే ఉద్యోగస్తుల ద్విచక్ర వాహనాలు సీట్లను పళ్ళతో కొరికేయడం, పార్కింగ్‌లో ఉన్న కారుల అద్దా లను విరగకొట్టడం లాంటి ఆస్తి నష్టాలను చేస్తున్నాయి. వాకింగ్ కోసం వెళ్లే మహిళలు, పురుషులు రోడ్లపై వెళ్లలేక పోతున్నారు. కొన్నిసార్లు పిల్లలపై దాడి చేయడానికి యత్నించిన సందర్భాలు కూడా ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. ఇదే ప్రాంతంలో బ్యారేజ్కు సంబంధించిన మంచినీటి వాటర్ ట్యాంక్ ఇక్కడే ఉండడంతో ఉదయం,సాయంత్రం సమయాలలో బ్యారేజ్ వాటర్ ట్యాంక్ ఇక్కడే ఉండడంతో ఉదయం సాయంత్రం వేళలో మంచి నీరు పట్టుకోవడానికి ధవళేశ్వరం గ్రామం చుట్టుపక్కల నుండి మంచి నీటి కోసం వచ్చే వారి మీద అదేవిధంగా చేస్తున్నాయని మంచినీటి కోసం రావడం మానేశామని వారు వాపోతున్నారు. ఈ పరిస్థితుల వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తక్షణమే అటవీ శాఖ, మున్సిపల్ అధికారులు, పంచాయతీ అధికారులు జోక్యం చేసుకొని కోతులను పట్టుకొని వన్య ప్రాంతాలకు తరలించే చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ప్రాణ, ఆస్తి నష్టం తప్పదని అందువల్ల అధికారులు కోతుల సమస్యపై అత్యవసర చర్యలు తీసుకోవాలన్నారు. గొల్లపేట, జి.టి.పి.ఎస్ క్వార్టర్స్, పోలవరం స్పెషల్ కలెక్టర్ వారి కార్యాలయ ఉద్యోగస్తులు మరియు వాటర్ ట్యాంక్ ప్రాంత ప్రజలు వానరాల నుండి మాకు ప్రాణ రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

## విఆర్ పురం మండలంలో ఎమ్మెల్సీ అనంత బాబు, మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి పర్యటన




**కూనవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం నియోజవర్గం విఆర్ పురం మండలం రేకపల్లిలో మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా గౌరవ ఎమ్మెల్సీ అనంత బాబు రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అనంత బాబు మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో ప్రజలను మోసం చేసిందని అందుకే వారి తరపున వారి ప్రజలు గొంతుకై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు, అలాగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల వద్దకు పాలన తీసుకురావడం కోసం జగన్మోహన్ రెడ్డి నూతన సంస్కరణలు తీసుకొస్తే చంద్రబాబు నాయుడు వాటిని ధ్వంసం చేసేందుకు వ్యూహరచన చేస్తున్నారన్నారు. ఎలక్షన్లలో హామీలను ఇచ్చి గద్దినెక్కిన కూటమి పార్టీ ఈరోజు వాటిలో అమలు చేయడంలో కాకమ్మ కథలు చెబుతున్నాయన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రతిపక్ష నాయకులపై తప్పుడు కేసులు బనాయించేందుకు శ్రద్ధ చూపిస్తున్న కూటమి ప్రభుత్వంపై ప్రజల తరపున పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. అలాగే ఏ కార్యకర్తకు ఆపద వచ్చిన అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విఆర్ పురం మండల పార్టీ అధ్యక్షులు, వైస్ ఎంపీపీ, కూనవరం జడ్పిటిసి, జిల్లా బీసీ అధ్యక్షులు, ఎంపిటిసిలు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచులు, వైస్ సర్పంచులు, వార్డ్ మెంబర్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి, మండల యూత్ ప్రెసిడెంట్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శేఖర్ మాస్టర్‌కి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ ఇన్స్పిరేషన్ అవార్డు



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** పాన్ ఇండయన్ సోసియో కల్చరల్ అసోసియేషన్ వారు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నా ఉపాధ్యాయులలో ప్రతిభా నైపుణ్యం మరియు సామాజిక సేవ స్పృహ ఉన్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవం సంధర్భంగా తేదీ 07/09/2025 ఆదివారం సాయంత్రం రాజమహేంద్రవరంనందు డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ ఇన్స్పిరేషన్ అవార్డును ప్రధాన చేసారు.రావులపాలెం మండలం జడ్పీ హై స్కూల్ రావులపాడు నందు ఇంగ్లీష ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కెవి శేఖర్ మాస్టర్ అంకిత భావంతో విద్యార్థులకు వినూత్న రీతిలో చేసే పాఠ్య బోధన పటిమను అభినందిస్తూ అలాగే పాఠశాల అభివృద్ధికై చేసే కృషికి గాను ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి మరియు సీనియర్ పార్లమెంటేరియన్, ప్రముఖ రాజకీయ విశ్లషకులు మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ సత్యనారాయణ చేతులు మీదుగా అవార్డ్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారులు నాగ కుమార్, శ్రీనివాస్‌రాజు, సర్పంచ్ సత్యదేవి బాబ్జి, పాఠశాల జిహెచ్ఎం మధుసూదనరావు, ఉపాధ్యాయులు, శేఖర్‌కి అభినందనలు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే పెద్దపీట

**– ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి అర్జీదారునికి పూర్తి స్థాయి న్యాయం చేయాలన్న మంత్రి దుర్గేష్**



**నిడదవోలు/పెరవలి, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రాధాన్యం అని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. సోమవారం నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండల తహాశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా విన్నారు. పీజీఆర్ఎస్ వచ్చిన అర్జీలు పెండింగ్ లో లేకుండా నిర్ణీత కాల వ్యవధి లోనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా ప్రజల నుంచి వివిధ సమస్యలపై స్వీకరించిన అర్జీలను ఎప్పటి కపుడు పరిశీలించి, సకాలంలో నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలన్నారు.

## సమాజంలో ఉపాధ్యాయులకు ఎనలేని గుర్తింపు

**– డివైఇఓ ప్రభాకర శర్మ**



**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్ :** సమాజంలో ఉపాధ్యాయులకు ఎనలేని గుర్తింపు ఉంటుందని, విద్యార్థులకు ఉత్తమ క్రమశిక్షణ, విద్యను అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని, డివైఇఓ ఈరంకి ప్రభాకరశర్మ, ఎంఇఓ వి.ఆర్.కె.చౌదరిలు తెలిపారు. సోమవారం పెద్దాపురం మండలం, ఆర్.బి.కొత్తూరు గ్రామంలో హైస్కూల్ నందు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు కె.నిత్యానందం, టి.కృష్ణమూర్తిలకు అభినందన సభ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనిలో భాగంగా ఉపాధ్యాయులు డివైఇఓ ఈరంకి ప్రభాకరశర్మను, ఎంఇఓ వి.ఆర్.కె.చౌదరిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలంగా ఉన్నచోట గ్రూపులు ఉంటాయి

**– వైసిపి రాష్ట్ర కార్యదర్శి డా.ఒమ్మి రఘురామ్**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా కాకినాడ జిల్లా, జగ్గంపేటకు చెందిన ఒమ్మి రఘురామ్ ను నియమించిన సందర్భంగా అయిన మీడియాతో మాట్లాడారు. వైసీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,శ్రేయోభిలాషులు అందరూ కలిసి రఘురామ్ ను ఘనంగా సన్మానించారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ నేను పార్టీ ఆవిర్భావం నుంచి జగన్ వెంటే ఉంటూ ఫలితం ఆశించకుండా, పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నానని అన్నారు. నన్ను రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. నాపై ఎంతో నమ్మకంతో ఈ పదవిని నాకు ఇచ్చినందుకు తూచా తప్పకుండా పార్టీ కోసం కష్టపడి పనిచేసి పార్టీ అధికారంలోనికి రావడానికి కృషి చేస్తానని తెలియజేశారు. జగ్గంపేట నియోజకవర్గంకి ఎవరికి టికెట్ ఇచ్చిన వారికి పనిచేయడానికి సిద్ధంగా ఉంటానని రఘురాం తెలిపారు. నియోజకవర్గంలో రెండు వర్గాలుగా ఉన్న వైసిపి పార్టీని ఒకే తాటిపైకి ఎప్పుడు తీసుకువస్తారు అని మీడియా ప్రతినిధులు అడగగా బెల్లం ఉన్నచోటకి చీమలు ఏ విధంగా చేరతాయో పార్టీ బలంగా ఉన్న నియోజకవర్గంలో గ్రూపులు ఉంటాయని త్వరలోనే అన్ని ఒక తాటిపైకి తీసుకువస్తామని రఘురాం అన్నారు.

## పెరవలి పిజిఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి దుర్గేష్



**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి తహశీల్దార్ కార్యాలయంలో సెప్టెంబర్ 8వ తేదీ సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీకి పెరవలి వచ్చిన ఆయన చెక్కుల పంపిణీ అనంతరం పెరవలి తహసిల్దార్ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కార వేదికను పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై అక్కడికి వచ్చిన ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులు, వినతులు, సమస్యలను ప్రత్యక్షంగా విని, సంబంధిత అధికారులను వెంటనే స్పందించి పరిష్కారం చూపాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రాధాన్యం అని, ప్రతి పౌరుడి అండతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కే నిరంజన్ ఎంపీడీవో కేయూఆర్ పద్మజ, డిప్యూటీ తాసిల్దార్ సన్నిబాబు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పులిదిండి పావని, ఏపీఎం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మంజూరైనది ఒకచోట - నిర్మాణం మరొక చోట

- ప్రధాన ప్రాంతాలను వదిలి ఇరుకు రోడ్లలో డ్రైనేజీ నిర్మాణం
- పాడా కార్యాలయంలో ఫిర్యాదు చేసిన జగ్గయ్యచెరువు కాలనీ వాసులు



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** తమ ప్రాంతానికి మంజూరైన డ్రైన్లు, సిసి రోడ్లు వేరే ప్రాంతాలకు తరలిపోతున్నాయని, స్థానిక జగ్గయ్య చెరువు కాలనీవాసులు సోమవారం పాడా కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. జగ్గయ్య చెరువు కాలనీలో తాము నివాసం ఉంటున్న ప్రాంతాలకు మురుగునీరు బయటకు పోయేందుకు డ్రైనేజీ సౌకర్యం లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తమ సమస్యను పరిష్కరించాలంటూ ఎంతో కాలంగా అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు సమర్పించి విన్నవించామన్నారు. కాలనీ ప్రధాన రహదారికి రెండోవైపున డ్రైన్ నిర్మించేందుకు నిధులు మంజూరయ్యాయని, కానీ ప్రధాన రహదారికి మంజూరైన చోట నిర్మించకుండా... ఎటువంటి ఉపయోగం లేని ఇరుకు ప్రాంతాల్లో డ్రైనేజీలు నిర్మించేందుకు స్థానిక నాయకులు పావులు కదుపుతున్నారని అధికారులకు తెలిపారు.

ప్రధాన రహదారిని విడిచిపెట్టి ఎటువంటి ఉపయోగంలేని ఇరుకు ప్రాంతాల్లో డ్రైనేజీ నిర్మాణం చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కాలనీ ప్రధాన రహదారికి మంజూరైన డ్రైనేజీని అక్కడే నిర్మించాలని కోరుతున్నామన్నారు. పిఠాపురం స్థానిక జగ్గయ్య చెరువు కాలనీలో ఇటువంటి ఘటనలు సర్వసాధారణంగా మారిపోయాయి. తమకు మంజూరైన సిసి రోడ్లను వేరే ప్రాంతాలకు తరలించికు పోతున్నారని జగ్గయ్య చెరువు కాలనీ మహిళలు గత వారం పాడా కార్యాలయానికి చేరుకుని ఫిర్యాదు చేశారు. స్థానిక అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో కాలనీవాసులంతా జిల్లా కలెక్టర్‌కు, ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు.

# ఆదిత్య యూనివర్శిటీలో గెస్ట్ లెక్చర్



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** ఆదిత్య యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో "ల్యాప్‌టాప్ టు క్లౌడ్: ఎక్స్‌ప్లోరింగ్ హైబ్రిడ్ క్లౌడ్ వర్చువల్ మిషిన్స్" అనే అంశంపై గెస్ట్ లెక్చర్ అక్టోబర్ నిర్వహించినట్లు డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. మేడపాటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా డెల్ టెక్నాలజీస్, బెంగళూరు నుండి ప్రిన్సిపల్ ఎస్‌ఆర్‌ఈ మరియు ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ సెల్వకుమార్ బాలకృష్ణన్ హాజరై, విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు. ఆయన విద్యార్థులకు క్లౌడ్ టెక్నాలజీ ప్రాముఖ్యత, ల్యాప్‌టాప్ నుండి క్లౌడ్ వరకు హైబ్రిడ్ వర్చువల్ మెషీన్ వినియోగం, వాటి వాస్తవ ప్రపంచ అనువర్తనాలు, ఉద్యోగ అవకాశాలు మరియు భవిష్యత్ కెరీర్‌లో క్లౌడ్ నైపుణ్యాల కీలకపాత్ర గురించి వివరించారు. అలాగే, ప్రస్తుత ఐటీ రంగంలో డేటా భద్రత, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు, వర్చువల్ మెషీన్లు, హైబ్రిడ్ మరియు మల్టీ క్లౌడ్ సర్వీసుల వినియోగం వేగంగా పెరుగుతున్నందున, ప్రాక్టికల్ అనుభవం పొందడం ద్వారా భవిష్యత్తులో మంచి కెరీర్ అవకాశాలు సాధించగలం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డా.టి.సుధారాణి మాట్లాడుతూ, "ఇలాంటి గెస్ట్ లెక్చర్ విద్యార్థులకు విజ్ఞానాన్ని విస్తరించి, వారిని ఇండస్ట్రీకి రెడీ చేస్తాయి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ డాక్టర్ ప్రభాకర్ రావు, విభాగం అధ్యాపకులు కె.రమేష్, ఎం. సుప్రజ మరియు విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.

# రుడా విసిగా బాధ్యతలు స్వీకరణ

- ప్రణాళిక బద్ద జీవన విధానానికి కట్టుబడదాం
- రుడా విసి మేఘస్వరూప్



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్:** రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ చైర్మన్‌గా వై.మేఘ స్వరూప్ సోమవారం స్థానిక జిల్లా కలెక్టరేట్‌లోని జేసి ఛాంబర్లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు సాదర స్వాగతం లభించింది. రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ నూతన వైస్ చైర్మన్ కు అభినందనలు తెలుపుతూ, పట్టణాభివృద్ధి రంగంలో రుడా కార్యకలాపాలు మరింత వేగంగా ముందుకు సాగుతాయని ఆకాంక్షించారు. ఇతర అధికారులు కూడా పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# ఎరువులు బ్లాక్ మార్కెట్‌పై అన్నదాత పోరు పోస్టర్ ఆవిష్కరణ




**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జడలు విప్పిన బ్లాక్ మార్కెట్ పై మాజీ మంత్రివర్యులు, మాజీ పార్లమెంటు సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం గారి ఆదేశాల మేరకు జగ్గంపేట మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గణేష్ రాజా ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో అన్నదాత పోరు పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా రావుల గణేష్ రాజా మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గంలో యూరియా కోసం, ఎరువుల కోసం రైతులు గత కొన్ని నెలలుగా తీవ్ర ఇబ్బందులు పడుతుంటే కూటమి ప్రభుత్వం నిద్రపోతోంది ఆ సమస్యలను రైతులతో కలిసి అధికారులు దృష్టికి తీసుకెళ్లాలని 9/9/2025 తేదీన న జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం ఆధ్వర్యంలో ఆర్డీవో గార్కి వినతి పత్రాలు ఇవ్వనున్నామని తెలిపారు. రైతుల కోసం YSRCP ప్రధాన డిమాండ్స్ 1. యూరియా సహా రైతులకు అవసరమైన ఎరువులు వెంటనే పంపిణీ చేయాలి. 2. బ్లాక్ మార్కెట్ ను నియంత్రించాలి ఎరువులను పక్క దోవ పట్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. 3. పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి . 4. ఉచిత పంటల బీమాను పునరుద్ధరించి అందరికీ వర్తింప చేయాలి . 5. వర్షాల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల రైతులకు వెంటనే ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుల రాము, రాష్ట్ర పబ్లిసిటీ విభాగం రామకుర్తి జాగాలు, జగ్గంపేట టౌన్ అధ్యక్షులు కాపవరపు ప్రసాద్, వాణిజ్య విభాగం కరుటూరి వీర్రాజు , జగ్గంపేట మండల ఉపాధ్యక్షులు భూమడ గణపతి రావు , యువజన విభాగం అధ్యక్షులు నకిరెడ్డి విష్ణు , కార్మిక విభాగం అధ్యక్షులు గుర్రం మహాలక్ష్మి (అబ్బు) , జగ్గంపేట మండల ప్రధాన కార్యదర్శి నక్కా శ్రీను , జగ్గంపేట మండల ప్రధాన కార్యదర్శి సప్ప రఘు , ఎంపీటీసీ నంగన నాని , కొండబాబు , చింతా భద్రరావు అప్పన్న నాగేశ్వర రావు , నకిరెడ్డి ప్రసాద్ , బిందనపు పేర్రాజు, గాది కృష్ణ , పలిపిరెడ్డి సత్తిబాబు , సాపిరెడ్డి సత్తిబాబు , పైలా చైతన్య , మల్లువలస శ్రీహరి బాబు, దొడ్డా సూరిబాబు , సావితి కొండబాబు , తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

- అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్
- పీజీఆర్‌ఎస్ ద్వారా 14 అర్జీలు స్వీకరణ



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వస్తున్న ప్రతి ఫిర్యాదును క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారం చూపాలని అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్ అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్‌ఎస్)ను నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులతో అదనపు కమిషనర్ నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. మొత్తం 14 ఫిర్యాదులు రాగా.. వీటిలో ఇంజనీరింగ్ కి సంబంధించి 9, టౌన్ ప్లానింగ్ కి సంబంధించి ఒకటి, రెవిన్యూకు సంబంధించి ఒకటి, పబ్లిక్ హెల్త్ కి సంబంధించి రెండు, వార్డు సచివాలయాలకు సంబంధించి ఒకటి ఉన్నాయి. పీజీఆర్‌ఎస్ లో వచ్చిన ప్రతి అర్జీ పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు అదనపు కమిషనర్ సూచించారు. ప్రతి అర్జీపై సమగ్ర విచారణ చేసి, అర్జీదారుని సంతృప్తే లక్ష్యంగా చిత్తశుద్ధితో పరిష్కరించాలన్నారు. ఫిర్యాదుదారులకు పూర్తి భరోసా కలిగించే విధంగా పరిష్కారాలు చూపాలని.. పదే పదే రీ ఓపెన్ అవుతున్న కేసులపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అర్జీలు ఏదశలోనూ పెండింగ్ ఉండకూడదని.. బియాండ్ ఎస్ఎల్ఏకు వెళ్లకుండా రోజువారీగా అర్జీలను ఓపెన్ చేసుకోవాలని తెలిపారు. అలాగే అర్జీదారుడు తమ ఫిర్యాదు స్థితిగతులను 1100 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. అనంతరం వార్డు సచివాలయాల సిబ్బందితో టెలీకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ.. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని వీలైనంత త్వరగా పూర్తిచేయవలసిందిగా ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ, సెక్రటరీ జి.శైలజ వల్లి, సిటీ ప్లానర్ జి.కోటయ్య, ఎంహెచ్ఓ వినూత్న, ఎస్ఈ(ఇంఛార్జి) రీటా, మేనేజర్ ఎండి అబ్దుల్ మాలిక్, రెవిన్యూ ఆఫీసర్ సీహెచ్ శ్రీనివాసరావు, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 6 అర్జీలు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్‌ఎస్) కార్యక్రమానికి 6 అర్జీలు వచ్చినట్లు ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు. వీటిలో భూ సమస్యలు సంబంధించినవి 5, ఆర్.ఓ.ఆర్ కు సంబంధించి 1 అర్జీలు వచ్చాయని, ఈ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీఓ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఇ రవిశంకర్, హెచ్‌డబ్ల్యూఓలు శ్రీవల్లి, రమేష్, రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బి.జె.రవీంద్ర, డివిజన్‌లోని వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు,అర్జీదారులు పాల్గొన్నారు.

# అక్షరాసులుగా మార్చే బాధ్యత మీదే




**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట మండలంలోని ఉన్న నిరక్షరాశులను అక్షరాస్యులుగా మార్చే బాధ్యత మీపై ఉందని అడల్ట్ ఎడ్యుకేషన్ జిల్లా యాంకర్ పర్సన్ రాజేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన జగ్గంపేటలో మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం ఉమా మహేశ్వరరావు ఆధ్వర్యంలో ఉల్లాస్ అక్షర ఆంధ్ర అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజేష్ ముఖ్యఅతిథిగా పాల్గొను ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని, దీని యొక్క ముఖ్య ఉద్దేశం రాష్ట్రంలో ఉన్న నిరక్షరాస్యులను అక్షరాసులుగా మార్చే బాధ్యత అప్పగించిందని తెలిపారు.

దీనిలో భాగంగానే మహిళ సమాఖ్య సంఘంలో చదువుకున్నవారు కొంతమందిని ఎంపిక చేసి వారికి ఒక్కొక్కరికి పదిమంది చొప్పున 100 మందిని అప్పగించి అక్షరాలు నేర్పే కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి స్వామి, వెలుగు కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన సమాజం ఉపాధ్యాయులతోనే సాధ్యం




మండలంలోని ఉపాధ్యాయులను అభినందించి, వారితో గ్రూప్ ఫోటో దిగిన వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ సత్యం

- విద్యార్థులకు విద్యతోపాటు విలువలు నేర్పాలి
- విద్యా వ్యవస్థలో సంస్కరణలు తెచ్చిన సీఎం, మంత్రి లోకేష్
- సర్వేపల్లి స్ఫూర్తి, ఆశయాలు అనుసరణీయం
- గురుపూజోత్సవం సభలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్

**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** విద్యార్థులకు విద్యతోపాటు విలువలు నేర్పాలని, అప్పుడే సమ సమాజ స్థాపన సాధ్యమవుతుందని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. రామచంద్రపురం మండల పరిషత్ అధికారి కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన గురుపూజోత్సవం వేడుకలో అయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశానికి ఎనలేని సేవలు అందించిన మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ ను స్మరిస్తూ ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఏడాది సెప్టెంబర్ 5న టీచర్స్ డే నిర్వహించడం ఆనవాయితీగా జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉత్తమ ఉపాధ్యాయులను, పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ మెరుగైన సమాజ నిర్మాణం కోసం, భావితరాల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యా వ్యవస్థలో పలు సంస్కరణ తీసుకొచ్చి ఉపాధ్యాయుల గౌరవాన్ని కూటమి ప్రభుత్వం కాపాడిందని అన్నారు. రాజకీయాలకు అతీతంగా విద్యా వ్యవస్థలో పెను మార్పులు తీసుకొచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. నిరుపేదల విద్యను ప్రోత్సహిస్తూ మంత్రి సుభాష్ 112 మంది పేద విద్యార్థులను దత్తత తీసుకొని చదివిస్తున్నారన్నారు. వారికి ఉద్యోగం వచ్చేవరకు బాధ్యత తీసుకున్నామని వెల్లడించారు. పేదరికంతో ఏ ఒక్క విద్యార్థి చదువు ఆపకూడదని మంత్రి సుభాష్ సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా గురువులను తన చేతుల మీదుగా సత్కరించడం అదృష్టంగా భావిస్తున్నాఅన్నారు. ఎంపీపీ అంబటి భవాని మాట్లాడుతూ సమాజంలోని అజ్ఞానాన్ని పారద్రోలి విజ్ఞానాన్ని అందించేది గురువులని వారిని గౌరవించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఎంఈఓ లు వీర రాఘవరెడ్డి, నాగేశ్వరిలు మాట్లాడుతూ చిన్ననాటి నుంచి విద్యార్థుల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని వారి భవితవ్యాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు గురువులు కృషి చేయాలన్నారు.

ఎస్ కె పి పి ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ నాయుడు మాస్టర్ మాట్లాడుతూ ఒక సాధారణ ఉపాధ్యాయుడుగా పనిచేసిన తనకు ఉన్నతమైన ఎస్ కే పి పి ట్రస్ట్ బోర్డు చైర్మన్గా అవకాశం కల్పించిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయ లోకం పట్ల మంత్రి సుభాష్‌కు అపారమైన గౌరవం ఉందని ఉదహరించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, గరికపాటి సూర్యనారాయణ, పట్టణ అధ్యక్షులు వుండవిల్లి శివ, మేడిశెట్టి సూర్యనారాయణ, గౌరీ శంకర్, వాడ్రేవు సాయి ప్రసాద్, విత్తనాల వెంకటరమణ, చందమామ వాసు, పలువురు ఉపాధ్యాయులు, కూటమి పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## పాలిస్తీనా జెండాలతో ర్యాలీ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ నగరంలో పాలస్తీనా జెండాలతో కార్ ర్యాలీ చేసినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విశ్వ హైందవ పరిషత్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషించే పాలిస్తీనా లాంటి దేశం జెండాలు పట్టుకుని ఆ దేశానికి అనుకూలంగా ఉన్నవారిని శిక్షించాలన్నారు. ఇక్కడ పుట్టి ఇక్కడ పెరిగి ఉగ్రవాద దేశాలకు అనుకూలంగా ఉన్న వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్, ఎస్పిలకు వినతిపత్రం అందజేశారు.

# యూరియా అంశంలో వైసిపి జిమ్మిక్కులు

- రాజకీయ మనుగడ కోసం పాట్లు
- కొత్తపేట నియోజకవర్గంలో ఎక్కడా యూరియా కొరత లేదు
- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** వైసీపీ నాయకులు తమ రాజకీయ మనుగడ కోసం అన్నదాత పోరు అంటూ రైతులను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదేళ్ల పాటు రైతుల కోసం ఏ మాత్రం ఆలోచించకుండా పాలన చేసిన జగన్ ఇప్పుడు అన్నదాత పోరు అంటూ మొసలి కన్నీరు కార్చడాన్ని రైతులు జీర్ణించుకోలేకపోతున్నారని ఆయన అన్నారు. రైతుల దెబ్బకే వైసిపి గత ఎన్నికల్లో 11సీట్లకు పరిమితం అయ్యిందని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వమని వ్యాఖ్యానించారు. అన్నదాత సుఖీభవ కింద ఏడాదికి రూ.20వేలు రైతులకు అందిస్తుందన్నారు. ఏ పంట కైనా ధరలు లేకపోతే వెంటనే ప్రభుత్వం రంగంలోకి దిగి ధరల స్థిరీకరణ చేసి రైతుల్ని ఆదుకుంటుందన్నారు. మీ హయాంలో కనీసం ఒక్క రైతు కన్నా ఒక తార్పాలిన్ అయినా ఇచ్చారా? ఒక డ్రిప్ ఇరిగేషన్ పథకం అయినా ఇచ్చారా? అని వైసిపి నాయకులను ఆయన ప్రశ్నించారు. వైసిపి హయాంలో యూరియా కోసం రైతులు లైన్లో నిలబడి నానాపాట్లు పడ్డారని గుర్తు చేశారు. ఇప్పుడు కొత్తపేట నియోజకవర్గంలో ఎక్కడా యూరియా కొరత లేదని తెలిపారు. 3200 బస్తాలు, సుమారు 144 టన్నుల యూరియా రైతులకు అందుబాటులో ఉందన్నారు. వానపల్లి, నర్సిపూడి సొసైటీలకు మరింత యూరియా రాబోతుందని చెప్పారు. నిరంతర సరఫరా జరగనుందన్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది అని ఆలోచించే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని వ్యాఖ్యానించారు. ఇప్పటికే వైసీపీ నాయకులు రాజకీయంగా పతనమయ్యారని ఇంకా లేనిపోని జిమ్మిక్కులతో ప్రజల్లోకి వెళ్లాలని చూస్తే ప్రజలు అసహ్యించునే పరిస్థితి దాపురిస్తుందని ఎద్దేవా చేశారు. రైతులను ఆదుకోవడానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.

## గాలికుంటు వ్యాధి నివారణపై పాడి రైతులు అవగాహన పెంపొందించుకోవాలి

- జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి



**కాకినాడ,మేజర్‌న్యూస్:** పశువుల్లో వచ్చే గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఒకటే మార్గమని ఈ వ్యాధి నివారణపై పాడి రైతులు అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు.సోమవారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంపై రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరిం చారు. ఈనెల 15 నుంచి అక్టోబర్ 15 వరకు జరుగనున్న ఈ కార్య క్రమాన్ని పాడిరైతులుసద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్ర మంలో పశు సంవర్ధక జేడీ డా.కె.కృష్ణమూర్తి,డీడీడా. బీ.ఆర్. అంబేద్కర్, ఏడీ డా.ఎందినకర్,డా.గిరీష్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య చికిత్సలో ఫిజియోథెరపీ కీలకపాత్ర




**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆరోగ్య జీవనాన్ని కొనసాగించేందుకు నిర్దేశించిన ఒక ప్రముఖ వైద్య ప్రక్రియ ఫిజియోథెరపీ అని, వైద్య చికిత్సలో ఈ వైద్య విధానం కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా పేర్కొన్నారు.ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం పురస్కరించుకుని జిల్లా ఆరోగ్య శాఖ, కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి ఫిజియోథెరఫీ విభాగం ఆధ్వర్యంలో సోమవారం సర్పవరం కూడలి వద్ద జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ సర్పవరం జంక్షన్ నుండి భానుగుడి కూడలి వరకూ అవగాహనా ర్యాలీ జరిగింది.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ ఫిజియోథెరపీ ఛాతి, గుండె, కండరాల నొప్పులు, పక్షవాతం, అంగవైకల్యంతో పాటు క్యాన్సర్ వలన వచ్చే నొప్పులకు చక్కటి ఉపశమనం లభిస్తుందన్నారు. డిఎమ్ & హెచ్ఓ డాక్టర్ నరసింహ నాయక్ మాట్లాడుతూ పెద్ద ఖర్చు లేకుండా, శరీరాన్ని పాడు చేయకుండా చేసే వైద్యమే ఫిజియోథెరపీ అని అన్నారు. ఆధునిక సాంకేతికతతో ఫిజియోథెరపీ వైద్యం మరింత నాణ్యతగా జరుగుతూ రోగులకు ఉపశమనం కలుగుతుందని తెలిపారు. ర్యాలీ ముగింపు సందర్భంగా పాల్గొన్న వారికి ప్రశంసాపత్రాలు,జ్ఞాపికలు అందజేశారు. అనంతరం జిజిహెచ్ ఫిజియోథెరఫీ విభాగంలో జరిగిన కార్యక్రమంలో సూపరిండెంట్ డా.ఎస్.లావణ్య కుమారి, డా.శ్రీనివాసన్, డా.లకమన సాయినాథ్, డా.ఉమాశంకర్ మొహంతి తదితరులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఫిజియోథెరఫీ విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా 59వ అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ వేడుకలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ కలెక్టర్ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో 59వ అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా సంపూర్ణ అక్షరాస్యత ప్రతిజ్ఞ చేయించారు. నేను నా చుట్టూ ఉన్న అందరూ నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయుటకు స్వచ్ఛందంగా కృషి చేస్తానని, వారి జీవన నైపుణ్యాలను పెంపొందించడానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని ప్రతిజ్ఞ చేయుచున్నాను అని జిల్లా అధికారులు, ఉద్యోగుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వయోజన విద్యాశాఖ జిల్లా నోడల్ అధికారి పోషయ్య కార్యక్రమంను ఉద్దేశించి మాట్లాడుతూ అక్షరాస్యత ఆవశ్యకత, చదువుకున్న వారికి సమాజంలో జీవన ప్రణామాలు ఎలా మెరుగు పడతాయో వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు, మెప్మా పీడీ ప్రియంవద, డిసిహెచ్ఎస్ లావణ్య కుమారి, గ్రహనిర్మాణ శాఖ పిడి ఎన్.వి.వి. సత్యనారాయణ, పిఓఎస్ఎస్ ఏ.వేణు గోపాల్, సెట్రాజ్ సీఈఓ కాశీ విశ్వేశ్వరరావు, బీసీ కార్పొరేషన్ ఈడి శ్రీనివాసరావు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.